## పశుసంపదను కాపాడుకోవాలి

పెంట్లవెల్లి, మే1 : ఎండ తీవ్రత నుంచి పశుసంపదను కాపాడుకోవాలని జిల్లా పశు వైద్యాధికారి రమేశ్ రైతులకు సూచించారు. ఇటీవల మండలంలోని శింగవరం చెందిన రైతు వెంకటయ్య లేగదూడలు వరుసగా మృత్యువాత పడడంతో బుధవారం ఆయన పశువులను పరిశీలించారు. ఆయనవెంట ఏడీ జ్ఞానేశ్వర్ ఉన్నారు.

## వివాహిత ఆత్మహత్య

తిమ్మాజిపేట, మే 1 : మండలంలోని బాజీపూర్‌కు చెందిన చంద్రకళ (45) మంగళవారం రాత్రి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. ఆయన కథనం మేరకు చంద్రకళ భర్త మద్యానికి బానిస కావడంతో పాటు కుమారుడు మదుమేహ వ్యాధితో బాధపడుతున్నాడు. కుమారుడి చికిత్సకు ఆర్థిక ఇబ్బందులు తలేత్తడంతో పాటు భర్త మద్యానికి బానిస కావడంతో మనస్తాపానికి గురై మంగళవారం రాత్రి భోజనం అనంతరం కుటుంబ సభ్యులు నిద్రించాక ఇంటి వెనుక ఉన్న చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి ఆంజనేయులు ఫిర్యాదు వేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై తెలిపారు.

## బీజేపీకి ఓట్లు అడిగే హక్కు లేదు

- ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



కొల్లాపూర్‌లో కార్మికులను సన్మానిస్తున్న మంత్రి జూపల్లికృష్ణారావు

పెంట్లవెల్లి/కొల్లాపూర్ రూరల్ మే 1 : రాష్ట్ర విభజనలో భాగంగా తెలంగాణకు రావాల్సిన నిధులు ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేసిన బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కులేదని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మాధవస్వామినగర్‌లో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి మనం రుణపడి ఉన్నామని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవిని గెలిపించుకొని ఆమె రుణం తీర్చుకుందామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అంతకుముందు కొల్లాపూర్ మండలం సోమశిలలో కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సింహ, గోవిందగౌడ్, ధర్మతేజ పాల్గొన్నారు. కాగా కొల్లాపూర్‌లో మేడే వేడుకల ను పురస్కరించుకొని బుధవారం రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ ధర్మతేజ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి హాజరై వివిధ రంగాలకు చెందిన కార్మికులను సన్మానించి మాట్లాడారు.

# కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలి

- ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్ రూరల్, మే 1 : అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అంజనగిరిలో బీఆర్‌ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలని మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కాక హామీలను అమలు చేయలేక మొఖం చాటేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చి ఐదు నెలలు కావస్తున్నా.. ఆరు గ్యారెంటీలో మహిళలకు బస్‌లో ఉచిత ప్రయాణం తప్ప, 200 యూనిట్ల ఉచిత కరెంట్, వరి ధాన్యానికి రూ.500లు బోనస్ బోగస్‌గా మారిందని విమర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాంచందర్‌యాదవ్, మాజీ జెడ్పీటీసీ కాటం జంబులయ్య, బోడబండతండా ఎంపీటీసీ శంకర్ నాయక్, అంజనగిరి పార్టీ అధ్యక్షుడు రమేశ్‌యాదవ్, భీముడుయాదవ్ తదితరులు ఉన్నారు.



బీఆర్‌ఎస్ కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

**ఊర్కొండలో..**

ఊర్కొండ, మే 1: ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్ నాయకులకు చెంపపెట్టుకావాలని మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వీరారెడ్డి అన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

**ఆర్‌ఎస్పీ బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం**

వంగూరు, మే 1 : రెండు జాతీయ పార్టీ లైన కాంగ్రెస్, బీజేపీ ఎన్ని కుట్రలు చేసినా బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ విజయం ఖాయమని పట్టణ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు జంగయ్య బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాసేవే ధ్యేయంగా ఐపీఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసి కేసీఆర్ అండదండలతో ఎంపీగా పోటీ చేస్తున్న ఆర్‌ఎస్పీ ఎలాంటి మచ్చలేని నాయకుడన్నారు.

## ఓటింగ్ శాతాన్ని పెంపొందించాలి

- బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్



కల్వకుర్తి రూరల్, మే 1 : రాజ్యాంగ విలువలను కాపాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం పాటుగా త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంపొందించాలని స్వేరోస్‌కు బీఆర్‌ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని రాయల్ ఫంక్షన్‌హాల్‌లో ఓ వేడుకకు మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌తోపాటు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశం అంటేనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశమని ఇక్కడ అధికారం అంతా ప్రజలచేతుల్లో ఉంటుందని రాజ్యాంగంలో 324వ అధికరణ ద్వారా ఓటర్లు ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుంటారన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గోళిశ్రీనివాస్‌రెడ్డి, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, పార్టీ మండలాధ్యక్షుడు విజయ్‌గౌడ్, వైస్‌ఎంపీపీ గోవర్ధన్, కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్‌కర్నూల్‌కు చెందిన స్వేరోలు తదితరులున్నారు.

# ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

నాగర్‌కర్నూల్, మే 1: ఎన్నికల నిర్వహణకు అన్నివిధాలుగా సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఆయన హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులతో కలిసి పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్, కౌంటింగ్, స్లిప్పుల పంపిణీ, పోస్టల్ బ్యాలెట్ కోసం చేపట్టిన చర్యలు, ఓట్‌ఫ్రం హోం, పోలింగ్ సిబ్బందికి శిక్షణ తదితర వాటిపై సమీక్ష నిర్వహించారు. కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సీతారామరావు పాల్గొన్నారు.

**Form C-1**

**(For Candidate publish in Newspapers, TV.)**

Declaration about criminal cases.

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil ) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **Dr.PRAVEEN KUMAR REPALLE SIVA, Son of Late B.R.SAVARANNA aged 57 Years, resident of H.No.1-61, Santhosh Nagar, Aalampur, Jogulamba Gadwal District, Telangana- 509152**

Name of political party : **BHARAT RASHTRA SAMITHI (BRS)**

(Independent candidates should write " Independent" here)

Name of election : **General Elections to House of People - 2024.**

Name of Constituency :**12-NAGARKURNOOL (SC) Parliamentary Constituency, TELAGNANA**

I, **Dr.PRAVEEN KUMAR REPALLE SIVA** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

| Sl No. | Name of Court | Case No. and Dated | Status of Case(s) | Section (s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1) | Not Applicable | FIR No.90/2023, Bejjur Police Station, Kumarambheem Asifabad District | Case is under investi-gation. | U/s.188 of IPC. It is alleged that, conducted public meeting at munjampally village and violated model code of conduct. |
| 2) | Not Applicable | FIR No.221/2023, KagaznagarTown Police Station, Kumarambheem Asifabad District. | Case is under investi-gation. | U/s.188 of IPC r/w 7 RIA. It is alleged that entered into Mehraj Mosque and conducted meeting and violation of model code of conduct. |
| 3) | Not Applicable | FIR No.234/2023, KagaznagarTown Police Station, Kumarambheem Asifabad District. | Case is under investi-gation. | U/s.395, 307, 427, 171-F, r/w 34 of IPC. It is alleged that, stopped vehicle of the complainant and damaged vehicle, snatched 25,000/- and attempted to kill. |
| 4) | Not Applicable | FIR No.348/2023, Suryapet TN Police Station, Suryapet District. | Case is under investi-gation. | U/s.143, 341, 188, r/w 149 of IPC. It is alleged that, being a member of an unlawful assem-bly,conducted rally with BSP party flags beyond the permitted route. |
| 5) | Not Applicable | FIR No.144/2021, Karimnagar III Town Police Station, Karimnagar District. | Case is under investi-gation. | U/s.153-A, 295-A, 298, r/w 34 of IPC. It is alleged that promoting enmity between different groups on ground of religion, race, place of birth, residence, language etc., and doing acts prejudicial to main-tenance of harmony. |

(B) Details about cases of conviction for criminal offences

| Sl No. | Name of Court & date(s) of order(s) | Description of offences(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |
| 2 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |
| 3 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |

Sd/-

**Dr.PRAVEEN KUMAR REPALLE SIVA**

# మద్యం నిల్వలపై నిఘా పెంచండి

- రాత్రి 10 గంటల తర్వాత విక్రయాలు నిలిపివేయాలి
- ఎన్నికల వ్యయ పరిశీలకుడు సౌరభ్

నాగర్‌కర్నూల్, మే 1: గ్రామాలు, పట్టణాల్లో మద్యం అక్రమ నిల్వలపై దృష్టి సారించాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకుడు సౌరభ్ ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మీడియా కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్‌తో కలిసి ఆయన ఎక్సైజ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బార్లు, మద్యం దుకాణాలను తనిఖీలు నిర్వహించాలని, రోజువారి మద్యం అమ్మకాలకు సంబంధించిన రికార్డులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఎన్నికల నిబంధనల మేరకు రాత్రి 10 గంటల తర్వాత మద్యం అమ్మకాలపై అధికారులు నిఘా ఉంచాలన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టుల వద్ద పటిష్ఠ నిఘా పెట్టాలన్నారు. మద్యం డిపో నుంచి షాపులకు వెళ్లే వరకు రవాణాపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. సమావేశంలో ఎక్సైజ్ అధికారిణి గాయత్రి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఎక్సైజ్ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న వ్యయ పరిశీలకుడు సౌరభ్

# ఘనంగా కార్మికుల దినోత్సవం



కల్వకుర్తిలో యూనియన్ జెండాను ఎగురవేస్తున్న కార్మిక సంఘం నాయకుడు సూర్యప్రకాశ్‌రావు

వెల్దండ, మే 1: మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం సీఐటీయూ, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్, విద్యుత్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడేను ఘనంగా నిర్వహించారు. పెద్దాపూర్‌లో భవన కార్మిక సంఘం నాయకులు జెండా ఎగురవేశారు.

**కల్వకుర్తిలో..**

కల్వకుర్తి, మే 1 : కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సూర్యలతా కాటన్‌మిల్ వద్ద బీఆర్‌ఎస్ నాయకుడు సూర్యప్రకాశ్‌రావు జెండాను ఎగురవేశారు.

**తిమ్మాజిపేటలో..**

తిమ్మాజిపేట, మే 1 : మండల కేంద్రంలో టీఎస్‌బీసీఎల్ జెండాను ఆవిష్కరించారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

**బిజినేపల్లిలో..**

బిజినేపల్లి, మే 1: మండలంలోని పాలెం, మంగనూర్ గ్రామాల్లో మేడే వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, అమరేందర్ పాల్గొన్నారు.

**బల్మూరు మండలంలో..**

బల్మూరు, మే 1 : మండలంలోని బల్మూరు, నర్సాయపల్లి, కొండనాగుల తదితర గ్రామల్లో బుధవారం సీఐటీయూ అధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి శంకర్‌నాయక్ కృష్ణయ్య, లాల్‌అహ్మద్, అంజీ పాల్గొన్నారు.

**కోడేరు మండలంలో..**

కోడేరు, మే 1: మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి నర్సింహ, శివయ్య, లక్ష్మయ్య,వెంకటయ్య పాల్గొన్నారు.

**పెద్దకొత్తపల్లిలో..**

పెద్దకొత్తపల్లి, మే 1: మండలంలో కార్మికులు బుధవారం మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కల్వకోలులో ఏఐటీయూసీ జెండాను ఆశాఖ అధ్యక్షుడు బాలస్వామి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకుడు ఏసయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

**కొల్లాపూర్‌లో..**

కొల్లాపూర్ రూరల్, మే 1: మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యుత్ కార్యాలయం, రాజాబంగ్లా వద్ద సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఎస్‌ఎండీ ఫయాజ్ జెండాలను ఆవిష్కరించారు. ఆర్టీసీ డిపో వద్ద డిపో కార్యదర్శి మధు జెండాను ఆవిష్కరించారు.

**వంగూరులో..**

వంగూరు, మే 1 : మండల కేంద్రంలో కార్మిక దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి శివరాములు బాలస్వామి నేతలు పాల్గొన్నారు.

**చారకొండలో..**

చారకొండ, మే 1 : మేడే వేడుకలను చారకొండ, జూపల్లి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. చారకొండలో 1104 యూనియన్ ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌నాయక్ హాజరై జెండా ఆవిష్కరించారు.

**పెంట్లవెల్లిలో..**

పెంట్లవెల్లి, మే 1 : మండల కేంద్రంలో మే డే వేడుకలను కార్మికులు ఘనంగా జరుపుకొన్నారు. ఈసందర్భంగా కొత్త బస్టాండ్, పాత బస్టాండ్ సమీపంలో కార్మిక సంఘాల జెండాలను ఆవిష్క రించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్, నాయకులు హన్మంతు తదితరులు పాల్గొన్నారు.



తిమ్మాజిపేట స్టాక్ పాయింట్ వద్ద...



చారకొండలో..

## సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

బిజినేపల్లి, మే 1: సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని సైబర్ క్రైం డీఎస్పీ గిరికుమార్ విద్యార్థులకు సూచించారు. బుధవారం సైబర్ జాగృతి దివాస్‌లో భాగంగా మండలంలోని పాలెం వ్యవసాయ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై నాగశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలల్లోనే మెరుగైన విద్య

కొల్లాపూర్ రూరల్, మే 1: ప్రభుత్వ కళాశాలల్లోనే మెరుగైన విద్యఅందుతుందని సీఐ మహేశ్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ దోస్త్ ద్వారా అడ్మిషన్స్ కరపత్రాలను బుధవారం విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్ సీఐ కే.మహేశ్, వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

## మద్యం స్వాధీనం

బల్మూరు, మే 1: మండలంలోని బాణాల గ్రామంలోని దుకాణాల్లో బుధవారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ కిరాణా దుకాణంలో అక్రమంగా నిల్వ ఉంచిన 12బీరు బాటిళ్లను స్వాధీనం చేసుకొని యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బాలరాజు తెలిపారు.

## మహిళలకు రక్షణగా షీటీం

- అదనపు ఎస్పీ రామేశ్వర్

నాగర్‌కర్నూల్, మే 1: మహిళల ర క్షణ కోసమే షీటీం పని చేస్తున్నదని అ దనపు ఎస్పీ సీహెచ్ రామేశ్వర్ అన్నారు. బుధవారం ఆయన గత నెలలో షీటీంకు అందిన ఫిర్యాదులు, పరిష్కరించిన కేసు ల గురించి వివరించారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు బాగా పనిచేస్తున్నాయన్నారు. విద్యార్థినులు, మహిళలు అ న్యాయానికి గురైనప్పుడు ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. 2024 ఏప్రిల్ నెలలో షీటీంకు 13 ఫిర్యాదులు రాగా అందులో 3 కేసులు, 4 పెట్టి కేసు లు, 6 కౌన్సిలింగ్ చేసిన కేసులు ఉన్నాయన్నారు.

## చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

తిమ్మాజిపేట, మే 1 :మండలంలోని ఆవంచ గ్రామంలో గత నెల 26న జరిగిన చోరీ ఘటనలో బుధవారం నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. చోరీ ఘటనపై కేసు నమోదు చేసుకొని సీసీ కెమెరా ఆధారంగా నిందితుడు మండల కేంద్రానికి చెందిన శివగా గుర్తించి అదుపులో కి తీసుకొని రూ.30 వేలు నగదును రికవరీ చేసినట్లు ఎస్సై తెలిపారు.

## భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

వెల్దండ, మే 1 : ఎంపీ బీజేపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్ భారీ మెజార్టీ తో గెలిపించుకుందామని పార్టీ తాలూకా ఇంచార్జ్ యెన్నం శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలో బొల్లంపల్లిలో బూత్ అధ్యక్షుడు వెంకటయ్యాయాదవ్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి, రవి, శివ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పాల్గొన్నా రు. పార్లమెంటు ఎన్నికల ఇంచార్జిగా విచ్చేసిన కేంద్ర సమాచార పశుసంవర్ధక శాఖ మంత్రి మురుగన్‌ను బుధవారం మండల బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.

## పెంట్లవెల్లి ఆర్టీసీ బస్టాండ్ పరిశీలన

పెంట్లవెల్లి, మే1 : మండల కేంద్రంలో శిథిలావస్థలో ఆర్టీసీ బస్టాండ్‌ను బుధవారం డిపో అధికారులు పరిశీలించారు. ఈ సందర్బంగా డిపో మెనేజర్ ఉమాశంకర్ మాట్లాడుతూ గతంలో బస్టాండ్ నిర్మాణం కోసం రెవెన్యూ అధికారులు 1.30ఎకరాల స్థలం కేటాయించారన్నారు. స్థలం కబ్జాకు గురవుతుండడంతో సర్వే చేయించామన్నారు. త్వరలో బస్టాండ్‌ను వినియోగంలోకి తెస్తామన్నారు.

## తాగునీటి ట్యాంకర్ ప్రారంభం

వెల్దండ, మే 1 : మండలంలోని బైరాపూర్‌లో నీటిఎద్దడితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న డాక్టర్ జగన్మోహన్‌రెడ్డి ట్యాంకర్లతో ఇంటింటికి ఉచిత నీటి సరఫరాను బుధవారం రోజున ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రక్షిత మంచినీటి కోసం స్థానికులు ఎ దుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉం చుకొని ట్యాంకర్లతో సరఫరా చేశామన్నారు.

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

అచ్చంపేట, మే 1: దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారుఅన్నారు. బుధవారం అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దవాఖానను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, ఓపీ, ఐపీ గదులను పరిశీలించి రోగులతో మాట్లాడారు.



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## రచయిత కుటుంబంపై కాంగ్రెస్‌వర్గీయుల దాడి



బోడబండతండాలో దాడిలో గాయపడిన బాలునాయక్

కొల్లాపూర్ రూరల్, మే 1: మండలంలోని బోడబండతండాకు చెందిన మలిదశ తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, రచయిత, కవి రామదాస్ కుటుంబంపై అదే తండాకు చెందిన కొందరు కాంగ్రెస్‌వర్గీయులు బుధవారం దాడికి పాల్పడినట్లు బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల వివరాల మేరకు బుధవారం 11గంటల సమయంలో రామదాస్ తండ్రి బాలునాయక్ ఒంటరిగా ఉండడాన్ని చూసి అదే తండాకు చెందిన రాజు నాయక్, కాంగ్రెస్ వార్డుసభ్యుడు చంద్రు, మరో ఐదుగురు కలిసి కర్రలతో దాడి చేసి గాయపర్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆత్మరక్షణ కోసం తమ ఇంటి ముందు ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాను ధ్వంసం చేశారని , గతంలో కూడా రెండు సార్లు దాడులకు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ఉపాధి కూలీలకు అన్ని వసతులు కల్పించాలి

వెల్దండ, మే 1 : ఉపాధిహామీ పథకం ద్వారా పనిచేస్తున్న కూలీలకు వేసవిని దృష్టిలో ఉంచుకొని తగిన వసతులు కల్పించాలని డీఆర్‌డీవో చిన్నఓబులేసు అన్నారు. బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో డీపీవోతో కలిసి పంచాయతీ కార్యదర్శులకు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్‌అసిస్టెంట్లకు ఉపాధిహామీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.కార్యక్రమంలో సత్యపాల్‌రెడ్డి, ఎం పీవో సునిత, ఏపీవో ఈశ్వర్, దేవేందర్‌గౌడ్ తదితరులున్నారు.

## రికవరీ సెల్‌ఫోన్ల అందజేత

కల్వకుర్తి రూరల్, మే 1 : పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను సీఐ కార్యాలయంలో అందజేశారు. బుధవారం సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డిలు సెల్‌ఫోన్లను రికవరీ చేసి ఫిర్యాదుదారులకు బుధవారం అందజేశారు. ఎస్పీ ఆదేశానుసారం రికవరీ సెల్‌ఫోన్లను సీఈఐఆర్‌తో గుర్తించి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా రికవరీలో చొరవ చూపిన కానిస్టేబుల్స్ దావూద్, చిరంజీవి, నజీర్‌లను సీఐ, ఎస్సైలు అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899

NT-311840-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794